# నక్క - ద్రాక్ష పండు





ఒక నక్క ఆకలితో మిక్కిలి బాధ పడుతూ తిరుగుతూ ఉండగా, ఒక ద్రాక్ష చెట్టు కనపడింది. అది చూడగానే సంతోషము వచ్చి దగ్గరికి పోయి ఆ ద్రాక్ష పండ్లు తినవలె అని పైకి ఎగర సాగింది.

కాని అవి బాగా ఎత్తులో ఉన్నందున, మన నక్క బావ ఎంత ఎగిరినా అందలేదు. అప్పుడు విసుగు పుట్టి " ఛీ ..ఛీ ఈ దరిద్రపు పండ్లు తింటే నా పళ్ళు పులిసిపోతాయి" అని ద్రాక్ష పళ్ళని నిందిస్తూ తను వచ్చిన దారిన పోయింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## ఈ కథలో నీతి ఏమిటి పిల్లలూ ?

## దుష్టులు తమకు దొరకని వాటిని నిందిస్తూ ఉంటారు.

Keywords: Nakka Draksha Pandu Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Nakka, Draksha Pandu, Fox, Grapes

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com